# సియంను కలిసిన ఎమ్మెల్యే కోరం



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 6 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలి

## వైద్య శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం

## పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి*

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్య శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి లోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డు, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్కకాటుకు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

2 లో..

# త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్ను



2 లో..

# స్కౌట్ అండ్ గైడ్ లో పాల్గొనడం సంతోషదాయకం



# త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్ను

### నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి ):*

ప్రపంచ కప్ అండర్ -19 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి రూ. 1 కోటి ఆర్థిక సహకారం ప్రకటించటం పట్ల నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం





పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలంకు చెందిన యువతి గొంగడి త్రిష నిరూపించిందని, అలాగే తమ బిడ్డలను లక్ష్యాల వైపు నడిపించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో త్రిష తండ్రి రామిరెడ్డి కుటుంబం కళ్లకు కట్టినట్లు చూపించిందని, నేటి యువతకు త్రిష మార్గదర్శకమని తెలిపారు. భవిష్యత్తులో త్రిష మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలంలో త్వరలో త్రిష అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# సియంను కలిసిన ఎమ్మెల్యే కోరం

*ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా అండర్ 19 ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రతభ కనబర్చిన భద్రాచలంకు చెందిన గొంగడి త్రిషకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 1కోటి నజరానా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, పాలకుర్తి ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, యశస్విని రెడ్డి, టిజి ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంద్రాసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలి



(మొదటి పేజీ తరువాయి... )

రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన, బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎవరెంతమంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ తో పాటు పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ సరళ, సిబ్బంది పాల్గొన్నారు.

## స్కాట్ అండ్ గైడ్ లో పాల్గొనడం సంతోషదాయకం

### ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్

*భద్రాచలం, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి ):*

తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చిలో జరిగిన డైమండ్ సిల్వర్ జూబ్లీ జంబూరి కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు స్కాట్ అండ్ గైడ్ నిర్వహణలో పాల్గొనడం సంతోషదాయకమని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో డైమండ్ సిల్వర్ జూబ్లీ జంబూరి ఉత్సవాలు ముగించుకుని వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందిస్తూ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల అంకంపాలెం, రేగుబల్లి, భద్రాచలంలో చదువుతూ స్కాట్ అండ్ గైడ్ కార్యక్రమాలు క్రమశిక్షణతో నేర్చుకుని సభలు, ఇతర సమావేశాల్లో బాధ్యతగా విధులు నిర్వహించడం వల్ల మంచి గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపుతో మన సేవలను ఇతర రాష్ట్రాలు ఉపయోగించుకోవడానికి ఆహ్వానం పలుకుతున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో మన సేవలను నిర్వహించడం జిల్లాకు మంచిపేరు వస్తుందని అందరికీ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు, స్కాట్ అండ్ గైడ్స్ ఇన్చార్జ్ నరేందర్, లక్ష్మి, చెన్నయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజలు



**పాల్వంచ, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్రం లోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట జరిపి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు,బుధవారం దేవాలయంలో పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహా మూర్తి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,గణపతి హోమం, కళశాభిషేకం,అన్నదానం, పడిపూజామహోత్సవము నిర్వహించారు,700 మంది కి అన్నదానం ఈ సందర్భంగా సుమారు 700 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు,ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పాల్గొని పూజలు చేశారు,ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, బోగిని శ్రీను, నాగ భూషణం,లింగాపురం పావని, భట్టు మంజుల,మారుతి నాగేశ్వరరావు, మల్లెల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలి




**పాల్వంచ, ఫిబ్రవరి05(ప్రజా జ్యోతి ):** వామపక్ష పార్టీల రైతు సంఘాల నాయకుల డిమాండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం సి ఆర్ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో,రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఐ, సిపి(ఐ)ఎం,సిపిఐ ఎంఎల్ -మాస్ లైన్ పార్టీల అనుబంధ రైతు,కార్మిక సంఘాల నాయకత్వంలో నిరసన కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి అడుసుమిల్లి సాయిబాబు,కె సత్య,వేల్పుల రమేష్ అధ్యక్షత వహించారు. రైతు ,కార్మిక సంఘాల నాయకులు. బండి నాగేశ్వరరావు కె బ్రహ్మాచారి కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడాపెత్తందారులకు, పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోసి పెట్టేందుకు రైతులు, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చిందని,ఈ చట్టాలు అమలయితే భారత దేశంలో చిన్న ,సన్న కారు, పేద రైతుల జీవితాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడతాయని.రైతులను వ్యవసాయానికి దూరం చేసి, ఉపాధి లేకుండా చేసే దుర్మార్గమైన చట్టాలని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలు అమలయితే సంఘటిత, అసంఘటిత కార్మికులు పని దినాలు ,ఉద్యోగ పని భద్రత, జీతాల పెంపు తదితర హక్కులను పూర్తిగా కోల్పోయి వీధిన పడే అవకాశాలు ఉన్నాయని. ఇంతటి దుర్మార్గమైన చట్టాలను తెచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలకులకు ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని,రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని,రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధలై వాల్ తో చర్చలు జరిపి, అతని ప్రాణాలు కాపాడాలని,కార్మిక, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిఐటియు, టి యు సి ఐ సంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు,అన్నారపు వెంకటేశ్వర్లు,నిమ్మల రాంబాబు, తులసి రామ్, వీసంశెట్టి పద్మజ, విశ్వేశ్వర రావు,గోనేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా బిజ్జం వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. ప్రవీణ్ కుమార్

**బూర్గంపహాడ్,ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్ రావు అధ్యక్షతన నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బిజ్జం వెంకటరామిరెడ్డి(సాక్షి), ప్రధాన కార్యదర్శిగా జి.ప్రవీణ్ కుమార్ (వెలుగు),కోశాధికారిగా గోడపర్తి రాంబాబు(వార్త )లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా తోకల మోహన్ రావు, గౌరవ సలహాదారులుగా కొండారెడ్డి, అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షులుగా మారుడి చంద్రశేఖర్ రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, రాము, సహాయ కార్యదర్శులుగా గొట్టేముక్కల అన్వేష్ రాజ్, పల్లంటి రమేష్, ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆర్గ నైజింగ్ సెక్రటరీ బర్ల జోష్, ప్రచార కార్యదర్శి తేజవత్ గాంధీ, కమిటీ సభ్యులుగా జక్కిరెడ్డి మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, చారి, దుద్దుకూరి మురళీకృష్ణ, కం దుకూరి శ్రీనివాస చారి, మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ లు అన్నారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధన, ఇన్సూరెన్స్ ఏర్పాటు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.



# ప్రభుత్వాలు విద్యరంగాన్ని సంక్షోభంలో పెడుతున్నాయి

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్

### పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగాన్ని సంక్షోభంలో పెడుతున్నాయి అని పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వవిద్య రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్ షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్, జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు విరుద్ధంగా, వివిధ రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తినీ దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నదని తెలిపారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంకుపడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. బుధవారం నిర్వహించిన ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటీ పృధ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.






# దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ





**పాల్వంచ, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):** ఈ నెల 11-02-2025 మంగళవారం నాడు కొత్తగూడెం పట్టణం కేంద్రంలోని బీసీ భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఆ తర్వాత మహనీయుల ర్యాలీ,26 మంది సహనిర్మాతలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది కనుక జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిత్ర దర్శకులు ఎం సేనాపతి కోరారు.ఈ సందర్భంగా ఆయన పాల్వంచలోని ప్రెస్ క్లబ్లో మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య తెలంగాణ సమాజం కోసం తన ప్రాణాన్ని అర్పించాడని అన్నారు,తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు అలాంటి వారిని సమాజం ఎప్పుడు గుర్తుంచుకోవాలని అందులో భాగంగానే దొడ్డి కొమరయ్య పైన సబ్బండ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సినిమా తీస్తున్నాం అని ఆయన అన్నారు. మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ జి సక్రు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమాని వెయ్యి మంది సహ నిర్మాతలతో నిర్మిస్తున్నామని ప్రపంచ సినీ చరిత్రలో ఇదొక సంచలన సినిమాగా నిలవబోతుందని అన్నారు.

# జాతీయ మాల మహానాడు



**పాల్వంచ, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):** పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ధారా చిరంజీవి ఆధ్వర్యంలో వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వర్గీకరించడం వలన మాలలకు తీరని అన్యాయం జరిగిందని దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి మొండి వైఖరితో ఆ శాస్త్రీయంగా వర్గీకరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2024 జనాభా లెక్కల ప్రకారం మరియు ఏదైతే ఉన్న 15% రిజర్వేషన్లను 25% కు పెంచి వర్గీకరణ చేయాలని వీరు డిమాండ్ చేసినారు తక్కువగా ఉన్న మాదిగలను ఎక్కువగా చూపించి ఒక అశాస్త్రమైన వర్గీకరణ చేసి తమ యొక్క అహంభావాన్ని చూపిస్తూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కాళ్లు పట్టుకొని మందకృష్ణ మాదిగ వర్గీకరణను శాస్త్రీయంగా రాజకీయ నాయకులు కలిసి కూర్చొని మాలలకు వ్యతిరేకంగా వర్గీకరణ చేయడం జరిగినది అని అన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు ,నామా నవీన్, బర్ల వెంకటరత్నం,నామా పండు,పుట్టి వెంకటేశ్వర్లు,భాష బోయిన అశోక్, గుర్రం లక్ష్మయ్య,ముగిత్యాల భాస్కర్, జీవి రత్నం,కోళ్ల పూడి ప్రవీణ్ తదితరు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకళ్యాణం



**భద్రాచలం, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## జిల్లావ్యాప్తంగా TUWJ(iju) సభ్యత్వనమోదు కార్యక్రమం

### జూలూరుపాడులో ప్రారంభించిన జిల్లా బాధ్యులు



జూలూరుపాడు,పిబ్రవరి 5(ప్రజా జ్యోతి )

వ్యాప్తంగా tuwj(iju) సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు లో బుధవారం సభ్యత్వ నమోదు ప్రక్రియను జిల్లా అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్. జిల్లా కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ జానీ ,బాపట్ల మురళిలకు సభ్యత్వనమోదు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొందరికి సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు దద్దుకూరి రామారావు సుధాకర్ ఈశ్వర్ మోదుగు ప్రభాకర్ పూర్ణచంద్రరావు బండ్ల వెంకట్ లు పాల్గొన్నారు.

## బాలమేళా కార్యక్రమం ప్రారంభం

### ప్రారంభించిన ఎంఈఓ జుంకీలాల్



జూలూరుపాడు, పిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)

జిల్లా కలెక్టర్ ఆదేశంతో జిల్లా విద్యాశాఖ సూచనలతో బుధవారం బాలమేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి జుంకీలాల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల యొక్క స్థితిగతులను పరిశీలిస్తూ విద్యార్థులలోని ప్రతిభను పరిశీలన ద్వారా తెలుసుకుంటూ నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించాలి అనే సంకల్పంతో పాఠశాలల మధ్య పోటీ తత్వాన్ని పెంచాలని, పాఠశాలలో విద్యార్థుల యొక్క నమోదును పెంచాలనేటువంటి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## పాఠశాలను సందర్శించిన బాలమేళా బృందం




టేకులపల్లి, ఫిబ్రవరి 05,ప్రజాజ్యోతి :

బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదుల్లో విద్యార్థులు సంపాదించిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను పరిశీలన చేసే విధానంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ బాలమేళా బృందం బుధవారం సందర్శించారు. టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన బాలమేళా బృందం పాఠశాలలో తరగతుల వారీగా విద్యార్థుల నైపుణ్యాలను, అభ్యాసన, ప్రగతి సృజనాత్మకత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో చదివించడం, రాయించడం, విభిన్న నేపథ్యాల నుంచి అన్ని కోణాల్లో అంశాలను అడిగి రాబట్టారు. ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, రమేష్,అబ్బయ్య, పాఠశాల హెచ్ఎం జ్యోతి రాణి, టీచర్స్ జర్పుల పద్మ, నీరజాషారోన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్లకు మేలు చేసే బడ్జెట్

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి



భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి ):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్లకు అనుకూల బడ్జెట్ అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిఐటియు, ఐద్వా,వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఐద్వా జిల్లాఅధ్యక్షురాలు డి.లక్ష్మి అధ్యక్షతన భద్రాచలంలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర బి జెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు,మహిళలకు,సామాన్య ప్రజలకు వ్యతిరేకం గా ఉందని, సంపన్న వర్గాలకు, పెట్టు బడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్ గా ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్య క్తం చేశారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు.ప్రజల కొనుగోలు శక్తి పంచే ప్రతిపాదనలు బడ్జెట్ లో లేవని పెర్కొన్నారు. దేశ సంపదనంతా కార్పోరేట్లకు దోసి పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం, నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఉడి గం చేస్తూ ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చే సిందని తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బిజెపి విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ ను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పని గంటలు పెంచి పెట్టుబడిదారులకు లాభాలు పెంచే చర్యలను బడ్జె ట్ లోప్రతిపాదించటం దుర్మార్గమైన చర్యగా నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యంబినర్సారెడ్డి,వ్యవసాయకార్మికసంఘం నాయకులు గడ్డం స్వామి,ఐద్వానాయకురాళ్ళుయు. జ్యోతి, జి.జ్యోతి,కెవిపియస్నాయకులు కోరాడ శ్రీను సిఐటియునాయకులువేణు, అజయ్,Xరాములు, నారయ ణ, గజ్జలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

### – జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి



చర్ల, ఫిబ్రవరి 5, ( ప్రజాజ్యోతి ):

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా విభజిస్తూ ఉభయ సభల్లో ఆమోదం తెలపడం రాజ్యాంగాన్ని అవమానించడంగానే తాము భావిస్తున్నామని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, జిల్లా కోకన్వీనర్ ఏడెల్లి గణపతి అన్నారు.ఎస్సీలను మూడు భాగాలుగా విభజిస్తూ జస్టిస్ షమీమ్ ఆక్తర్ ఆధ్వర్యంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి వర్గీకరణ అమలుకు ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చర్ల భద్రాచలం ప్రధాన రహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను మాల మహానాడు నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, కో కన్వీనర్ ఏడెల్లి గణపతి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రధానంగా చేసుకొని కమిషన్ నియమించడమే కాక, కమిషన్ ఇచ్చిన నివేదికను ఉభయ సభల ద్వారా ఆమోదించడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంట్ కు మాత్రమే చట్ట సవరణ చేసే అధికారం ఉన్నా అవేమీ పట్టనట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరైంది కాదని అన్నారు.2011 జనాభా ప్రాతిపదికన మాలలు 6 శాతం ఉంటే 13 సంవత్సరాల అనంతరం 2025 వ సంవత్సరంలో మాలలు ఐదు శాతం ఎలా తగ్గిపోతారని, రోజురోజుకు జనాభా పెరుగుతుంటే మాలల శాతం తగ్గిందంటూ గణాంకాలు తెలపడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉభయసభల్లో ఆమోదించిన వర్గీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీల రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ బోళ్ల వినోద్, భద్రాచలం డివిజన్ నాయకులు తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ,కుప్పాల నిరంజన్, కొంగూరు ప్రదీప్, మంచాల రవీందర్, చింతల శ్రీను, సిద్ధి రమేష్, చింతల నాగేంద్ర, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన కేంద్ర బడ్జెట్

### నిరసన వ్యక్తం చేస్తున్న రైతు కూలీ సంఘాలు



ఆళ్ళపల్లి పిబ్రవరి5.ప్రజాజ్యోతి

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ వ్యవసాయ రంగానికి పూర్తి నష్టం వాటిల్లే విధంగా ప్రవేశపెట్టిందని, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని పివైఎల్ జిల్లా నాయకులు గొగ్గల పాపారావు అధ్యక్షతన అఖిల పక్షం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి, నిరసన కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు, అఖిలపక్ష నాయకులు ఏఐకేఎంస్ రాష్ట్ర నాయకులు బట్టు ప్రసాద్, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు ఈసం చంద్రయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎనగంటి రమేష్ పలువురు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని బడ్జెట్లో రైతులను విస్మరించడం, కేటాయించకపోవడం రైతాంగ వ్యతిరేక విధానాలతో కేంద్ర ప్రభుత్వ కుయుక్తి, కుట్రలన్నీ బహిర్గతం అయ్యాయని వారు ఆరోపించారు. వ్యవసాయ రంగం నుండి దేశ జిడిపికి 16% అంటే 70 లక్షల కోట్ల రూపాయలు అందిస్తుందని, దీనికి జిడిపిలో కేవలం 0.4% బడ్జెట్ 2.51 శాతమే కేటాయిస్తే భారతదేశ వ్యవసాయ రంగం ఎలా ముందుకు వెళ్తుందని, ఎలా అభివృద్ధి చెందుతుందని వారు ప్రశ్నించారు. ఫసల్ బీమా యోజనకు 2025-2020లో పూర్తిగా తగ్గించారని, ఆహార సబ్సిడీకి తగ్గించడమే కాక, నిరంతరంగా ఉపాధి హామీ పథకం చేసేవారికి బడ్జెట్ తగ్గించారని, ఎల్పిసిని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్యనన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్య పరిష్కరించేలా వెంటనే బడ్జెట్ రద్దుచేసి వ్యవసాయ రంగానికి మరింత బడ్జెట్ ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంస్ జిల్లా నాయకులు బొర్ర వెంకన్న, మెస్సు గోపాల్, బత్తిని సత్యం, గొగ్గల వెంకటేశ్వర్లు, పివైఎల్ జిల్లా నాయకులు గొగ్గల పాపారావు, తోట వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



# మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని వామపక్షాల నిరసన

**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి**

**బడా కార్పొరేటీకరణ విధానాలను అరికట్టాలి**

**మోడీ ప్రభుత్వ నిరంకుశ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఖండించండి**

**వామపక్ష కార్మిక కర్షక సంఘాల నాయకులు డిమాండ్**



*ములకలపల్లి, ఫిబ్రవరి 05, ప్రజాజ్యోతి:*

బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ కె ఎం పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేయాలని లేబర్ కోట్లను ఉపసంహరించుకోవాలనే డిమాండ్ తో బుధవారం మండల కేంద్రంలోని వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నరాటి ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పొట్ట కొడుతుందని ఎద్దేవా చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాడి తెచ్చుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. బడా కార్పొరేట్ విధానాలకు పనిచేసే ఈ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజలు కార్మిక చట్టాలు రద్దయ్యే వరకు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ఉన్న చట్టాలను వెంటనే ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడుతూ దేశ రైతంగానికి అన్యాయం చేసే విధంగా ఉన్న వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాలు రైతులకు కార్మికులకు మెడలో ఉరి తాడుల మారుతాయని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడి బడా కార్పొరేట్ లకు ఈ చట్టాలు అనుకూలంగా కార్మిక కర్షక రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సరాము బడ్జెట్లో పేదలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘాల నాయకులు కుంజా కృష్ణ, నరాటి రమేష్, ఎండీ యూసుఫ్, కొరస రామకృష్ణ, గోగ్గల ఆదినారాయణ, ఎర్ర గొర్ల రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, గోపగాని లక్ష్మీ నరసయ్య, తేజావత్ జగ్గు, నకిరేకంటి నాగేశ్వరరావు, బుగ్గ వెంకట నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై రెవిన్యూ అధికారుల కొరడా

**ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు**

**తహశీల్దార్ గుడ్ల పుల్లారావు**

*ములకలపల్లి, ఫిబ్రవరి 05, ప్రజాజ్యోతి:*

మండలంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా పై రెవిన్యూ అధికారులు గత రెండురోజులుగా కొరడా ఝుళిపిస్తున్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్, గుడ్ల పుల్లారావు, గిర్దావార్ 2 బాదావత్ భద్రులు మండలంలోని వీకే రామవరం పంచాయితీ లో రెండు వేరువేరు ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన సుమారు 32 ట్రాక్టర్ల ఇసుక రాశులను గుర్తించి సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. తహశీల్దార్ గుడ్ల పుల్లారావు మాట్లాడుతూ ముర్రేడు పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా సాగుతుందనే సమాచారం మేరకు దాడులు చేస్తున్నట్లు తెలిపారు. వి కె రామవరం పంచాయితి కొత్తూరు శివారులో 25 ట్రాక్టర్ల ఇసుక వీకే రామవరం శివారులోని సీతారామ ప్రాజెక్టు కాలవ సమీపంలో ఏడు ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా నిలువ చేసినట్లు గుర్తించి సీజ్ చేసి లారీల సహాయంతో తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను వేలం పాట నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జర్నలిస్టుల సంక్షేమమే ప్రాధాన్యత

**నిరంతరం కోరుతూ ఎన్నో సాధించాం.... ఇ.ఉదయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు టియుడబ్ల్యూజే( ఐజేయు)**

**టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు ప్రారంభించిన సంఘం నాయకులు**

*అశ్వారావుపేట, ఫిబ్రవరి 05, ప్రజాజ్యోతి:*

జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం టియుడబ్ల్యూజే( ఐజేయు) అనేక పోరాటాలు చేసిందని కొంతమేర విజయం సాధించిన మరిన్ని లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని అందుకోసం నిరంతర పోరాటాలు చేసేందుకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సిద్ధంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇ. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎం రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, కోశాధికారి శీమకుర్తి శ్రీనివాసరావు, సుధాకర్ తదితరులతో కలిసి టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం నిరంతరం జీతభత్యాలు లేకుండా సమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిస్టులే అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లగా టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తూ,వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని అటువంటి సంఘంలో మీరు భాగస్వాములు అవుతు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, గౌరవ అధ్యక్షులు తోకల హరీష్ గుప్తా ,సంఘం జిల్లా నాయకులు బమ్మిడి మోహన్, ఎస్ హెచ్ఆలీ, శంకర్, బండి సురేష్, కృష్ణారెడ్డి, కుమార్ రాజా పాల్గొన్నారు.




# ఆడ మగ విత్తనాల కేసులో సీడ్ ఆర్గనైజర్ ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

*టేకులపల్లి,ఫిబ్రవరి 05,ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండల పరిధిలో ఈ నెల 03న ఆడ,మగ విత్తనాల ఇచ్చి రైతులను మోసం చేశారని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో చంద్రు తండాకు చెందిన కొంతమంది రైతులు ఫిర్యాదు మేరకు సీడును పరిచయం చేసిన లక్కినేని సురేందర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించడం జరిగింది. బుధవారం రోజున సీడ్ ఆర్గనైజర్ ను తోకల రాజేందర్ రెడ్డి ని వరంగల్ లో టేకులపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

*టేకులపల్లి,ఫిబ్రవరి 05, ప్రజాజ్యోతి :*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అన్నారు. బుధవారం శ్రీరామ్ మెమోరియల్ కప్ వెంకట్యతండా ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను టాస్ వేసి జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత క్రీడల వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఎటువంటి గొడవలకు క్రీడా మైదానంలో తాగునివ్వకుండా కలిసిమెలిసి ఆడాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇది గణేష్ , బద్రు, శివ, బండారి నరసింహారావు, సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి తీర్మానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలం

**మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్**



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి ):*

అసెంబ్లీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్మానం చేయటం రాజ్యాంగాన్ని అవమానించటమేనని మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాలలు అందరూ కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తప్పుపడుతున్నారని , తన ప్రభుత్వం కూలిపోతుందని కృష్ణ మాదిగ కుప్పిగంతులు చూసి భయపడుతున్నారని, వర్గీకరణ కి ఉప వర్గీకరణ కి తేడా తెలియని వాళ్లని ముఖ్యమంత్రి గా చేస్తే ఇలాగే ఉంటుంది అన్నారు.సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తీసుకున్న ఈ నిర్ణయం మీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా తీర్మానం చేయటం రాజ్యాంగాన్ని అవమానించటమేనని, ఈ తీర్మానం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని, జైలుకు వెళ్లటం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే ఐజేయూ సభ్యత్వ నమోదు

*ములకలపల్లి,ఫిబ్రవరి05 ,ప్రజాజ్యోతి:*

టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ , ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ ల ఆధ్వర్యంలో బుధవారం ములకలపల్లి ప్రెస్ క్లబ్ నందు నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. టియుడబ్ల్యూజె ఐజేయూ నూతన సభ్యత్వాలను జిల్లా జాయింట్ సెక్రెటరీ అయితా శేషగిరిరావు సమక్షంలో వివిధ పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నేషనల్ కౌన్సిల్ మెంబర్ దుద్దుకూరు రామారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రెటరీ ఎర్ర ఈశ్వర్, ములకలపల్లి పాత్రికేయులు మడివి రాంబాబు, రాజేందర్, కొట్టే శేషు షేక్

